
# ఆకలి చిత్రం

కె.బి.కృష్ణ

## భారతదేశంలో ఒక రాష్ట్రం.

## ఆ రాష్ట్రం పేరు అన్నపూర్ణ.

ఆ అన్నపూర్ణ మన ఆంధ్రరాష్ట్రమే. ఎటుచూసినా పచ్చని వరిచేలు. అంతటా ధాన్యరాశులు. మన బియ్యం విదేశాలకు కూడా ఎగుమతి అవుతాయి. కాని మన బియ్యం మనం రెట్టింపు ఖరీదుతో మార్కెట్‌లో కొనుక్కుంటున్నాము.



రాష్ట్రంలో ఎన్నో పంచదార ఫ్యాక్టరీలు ఉన్నాయి. కాని శుభకార్యం కోసం బస్తా పంచదార సంపాదించడం కష్టమే. రేషన్‌లో గాని, బ్లాకులో గాని కొనుక్కోవాలి. అటువంటి ఆంధ్రదేశంలో ఒక గ్రామం ఆ గ్రామంలో బస్ స్టాండ్.

మంచి వయస్సులో ఉన్న అమ్మాయి బట్టలకు కరువు వచ్చినట్లు జానెడు గుడ్డతో కుపున జాకెట్. మూడు అడుగుల పైటతో నిలబడి ఉంది. పూవు చుట్టూ తిరుగాడే తుమ్మెదల్లాగా. ఆమె చుట్టూ యువకులు ప్రదక్షిణాలు చేస్తున్నారు.

ఒక అడుక్కుతినే యువతి. సరియైన ఆచ్ఛాదన లేక తన వయసు సొగసులను దాచుకోడానికి విశ్వప్రయత్నం చేసుకుంటుంది.

ఆమె వంటి మీద సినీ నృత్య తారకు తోరణాలు కట్టినట్లు గుడ్డ పీలికల్లా బట్టలు ఉన్నాయి. ఆమెను సెక్సీ సినీ స్టార్‌ని చూసినట్లు చూస్తున్నారు బస్‌స్టాండ్‌లో జనం.

యాపిల్ పండు కొనుక్కుని అబగా తింటున్న ఒకవ్యక్తి ముందు. ఒక బిచ్చగాడు. అయన్ను చూస్తూ. గుటకలు వేస్తూ అయ్యా ధర్మం అంటున్నాడు. ఆయన వెంటనే అతనికి కనపడకుండా వెనక్కు తిరిగాడు.

ఈలోగా...

రెండు చేతుల్లో రెండు బరువైన మూటలు. చంకల్లో సామానులు. భుజానికి బేగ్స్ తగిలించుకుని. వీటన్నింటి కన్నా బరువైన శరీరానికి ఒక ఖరీదైన స్త్రీ రోడ్ రోలర్‌లా. గజగమనలా వస్తోంది బస్ కోసం...

అలా ఆమె వచ్చే హడావిడిలో, ఆమె చేతిలో ఒక మూట జారి క్రిందపడి. అరిదులో ఉన్న బియ్యం క్రిందవాలికి పోయాయి..

వొలికిపోయిన బియ్యాన్ని చూస్తూ. నిస్పృహయంగా నిలబడి చూస్తుండి పోయిందామె. ఎత్తుకుంటే అందరూ ఏమనుకుంటారోనని ఆమెకు ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్...అటూ. ఇటూ తిరుగుతోన్న పంది సపరివారంగా వచ్చి ఆ బియ్యాన్ని మూతులతో మట్టిలో కలిపి తినబోయింది.

అటు వేపే తిరుగుతున్న ఆవు వచ్చి తనకు దొరికినది తను తింటూంది.

ఆ రెండూ ఒక దాని వేపు మరొట కోపంగా చూసుకుంటున్నాయి. గుర్రు మంటున్నాయి.

ఎక్కడి నుండి వచ్చాయో, రెండు బలమైన కుక్కలు అవునూ. పందుల్నీను తరిమేసి ఆ బియ్యాన్ని తినసాగేయి...

ఇంతలో....

ఎక్కడి నుండి వచ్చాడో ఒక బిచ్చగాడు తన దగ్గర ఉన్న దుడ్డు కర్రతో. వీటన్నింటినీ బలం కొద్దీ తరిమేసి. మట్టితో కలిసి ఉన్న బియ్యాన్ని తన సంచిలో ఎత్తుకుని చక చకా వెళ్ళిపోయాడు.

ఇప్పుడు...

అక్కడ బియ్యం దొరికిన గుర్తులేదు.

ఆమె నిర్ఘాంతపోయి చూస్తుంది ఇదంతా దూరంగా....

బస్సు వస్తుంది....

బస్‌స్టాండ్ లో చలనం మొదలైంది.

కే.బి.కృష్ణ
అకౌంట్స్ ఆఫీసర్
స్పెషల్ ఆర్ అండ్ బి.
ఎడిబి సర్కిల్.
కాకినాడ - 533 004.